# ప్రజాజ్యోతి

## వరంగల్


ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

గురువారం 04-12-2025 పేజీలు : 10


వరంగల్, డిసెంబరు 3 :

స్థానిక సంస్థల రాజ కీయ వేడి రాజుకుంది. జిల్లాలో తొలి విడత నామినేషన్ల ఉపసంహారణ పక్రియ బుధవారం ముగిసింది. పల్లెల్లో ఇక ప్రచార పర్వం మారు మోగనుంది. బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహారణ ముగిసింది. అలాగే కొత్తగా ఏర్పడ్డ తోట గోపయ్యపల్లి పంచాయతీ సర్పంచ్ బీసీ జనరల్‌కు కేటాయించగా సర్పం చ్‌గా దొబ్బల రమేష్, ఆరు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బరిలో ఉన్న ప్రత్యర్థి పై ఎన్నికల్లో పై చేయి సాధించడానికి రాజకీయ వ్యూహాలతో ముందుకు సాగేందుకు ప్రయ త్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే కొందరు సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల అవసరాల కోసం ముందస్తుగానే భారీగా డబ్బులు, మద్యాన్ని సమకూర్చుకున్నట్లు సమాచారం. తొలి విడుత పోలింగ్ జరిగే 5 మండలాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచే సర్పంచ్ అభ్యర్థుల పోటీ అధికంగా ఉంది. 9 ఏళ్ళ తర్వాత కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రావడం, దాదాపు 12 ఏళ్ళ తర్వాత గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు రావడంతో, రిజర్వేషన్లు తమకు అనుకూలంగా ఉండటంతో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే అధికంగా నామినేషన్లు దాఖలు చేశారు.

# ఇక ప్రచార హోరు





# దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలి

- దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు
- వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉంది - కలెక్టర్ దివాకర

6 లో..

# తడి, పొడి చెత్తను వేరుగా అందించడం ప్రజల బాధ్యత

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి 38,42 డివిజన్ లలో చెత్తను వేరుగా అందించడంపై అవగాహన కల్పన

7 లో..



# పోస్టల్ బ్యాలట్ పత్రాల పంపిణి సక్రమంగా జరగాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 03 ( ప్రజాజ్యోతి ) :** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోస్టల్ బ్యాలట్ పత్రాలను సర్వీస్ ఓటర్లకు, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు సరిగ్గా పంపిణి జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పోస్టల్ బ్యాలట్ పంపిణి, నిర్వహణ మీద బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జడ్పీ సీఈఓ, డిపిఓ, అన్ని మండలాల ఎంపీడీఓ లు, తహసీల్దార్ లతో, ఎంపీవో లతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేశారు. పోస్టల్ బ్యాలట్ పంపిణి, నిర్వహణ తదితర అన్ని ప్రక్రియలకు సంబందించి మాస్టర్ ట్రైనర్ రామరాజు పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో ఈ నెల 9వ తేదీన ఎంపిడిఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రం కు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రెవెన్యూ శాఖ అధికారి గెజిటెడ్ అధికారిగా ఫారం 17 లో సంతకం చెయ్యడానికి అందుబాటులో ఉంటారన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారి దానికి సంబంధించిన వివరాలు నమోదు చేస్తారన్నారు. ఎవరికి అయితే పోస్టల్ బ్యాలట్ ఇస్తున్నామో వారి వివరాలు ఒక రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఓటరు సహాయక కేంద్రంలో ఓటింగ్ గోప్యతకు భంగం కలగకుండా ఓటింగ్ కంపార్ట్ మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. సర్వీస్ ఓటర్లకు పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా తయారు అయిన తర్వాత 24 గంటల్లోపు పోస్ట్ ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారి పంపాలన్నారు. వివరాలను రికార్డు చేయాలి అని సూచించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ తిరిగి ఎంపిడివో కార్యాలయం కు చేరినపుడు సంబంధిత ఎన్నికల అధికారి చేరిన సమయం తేదీ రికార్డు చేయాలని, కౌంటింగ్ కు సమయానికి ఒక గంట ముందు చేరిన అన్ని పోస్టల్ బ్యాలెట్ లను కౌంటింగ్ కు అనుమతిస్తారన్నారు. జిల్లా స్థాయి లో కలెక్టరెట్ ఏఓ, మండల స్థాయిలో తహసీల్దార్ లు నోడల్ ఆఫీసర్ గా ఉంటారని, మొత్తం ప్రక్రియ వీడియో గ్రాఫి చేయలని, పోటీ చేసే అభ్యర్థులు కూడా ఈ ప్రక్రియను పరిశీలించవచ్చున్నారు. పోలింగ్ కు సంబంధించిన ఏర్పాట్లు




చేసుకోవాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. పోలింగ్ జరిగే ప్రాంతాలలో ఫోటో ఓటర్ స్లిప్ పంపిణీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో ఈ నెల 6 న పోలింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో గురువారం అభ్యర్థులతో ఎన్నికల వ్యయానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమలో అభ్యర్థులు, మండల స్థాయి అధికారులు అభ్యర్థులు పాల్గొనాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలట్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ వివరించారు. ఎంపిడిఓలు, తహసిలదార్లు, ఎన్నికల అధికారి రోజు విధులు గురించి ఎన్నికల కార్యక్రమ సన్నద్ధం గురించి వివరించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నిక, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా నిర్వహించాల్సిన ముఖ్య విధులు, వీటికోసం సవివరమైన ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడానికి ముందస్తు ప్రణాళిక, దూరదృష్టి అత్యవసరమన్నారు. సమయానుగుణంగా నిర్వహించాల్సిన ప్రణాళికను డైరీలో వ్రాసుకొని ప్రతి అంశం సకాలంలో పూర్తి చేస్తూ, ప్రతి విషయానికి సంబంధించి చేసిన పురోగతిపై రిమార్కులు వ్రాసుకోవాలన్నారు. దీనితో పాటుగా ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధారిటీ లేదా డిప్యూటీ జిల్లా ఎన్నికల అధారిటీ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్

### పలువురు రాజకీయ నాయకులు

**ఎల్కతుర్తి డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం (దగ్గువారిపల్లి) గ్రామంలో శివ శ్రీ సిద్ధాంతి సంతోష్ కుమార్ అయ్యగారు ఇటీవల అనారోగ్య సమస్యల కారణంగా మృతి చెందిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ఆయనకు బుధవారం గ్రామంలో నిర్వహించిన ఏకాదశ కర్మ కార్యక్రమంలో టి ఆర్ ఆర్ ఎస్ హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్, పలువురు రాజకీయ నాయకులు పాత్రికేయ మిత్రులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతోష్ అయ్యగారి కుటుంబానికి ఈ కష్ట సమయంలో ధైర్యం చెప్పి వారి ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు పాత్రికేయ మిత్రులు ప్రార్థించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఆర్ ఎస్ హన్మకొండ



ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హేంగే భాస్కర్,ఆర్టీసీ డ్రైవర్ గూడెల్లి రాములు, బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి గెలిపిద్దాం

### బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

**పరకాల, డిసెంబర్ 03, (ప్రజా జ్యోతి):** బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయడానికి ముఖ్యంగా మెజారిటీ పంచాయితీలను గెలిపించుకోవాలని లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికల్లో



భాగంగా బుధవారం నడికూడ మండల పరిధిలోని వరికోల్, రాయపర్తి, నడికూడ, రామకృష్ణాపూర్ గ్రామాల సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేయించడం జరిగింది.

# మండలంలో నామినేషన్లు షురూ,

**శాయంపేట డిసెంబర్ 3 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో సర్పంచి అభ్యర్థులకు, వార్డ్ మెంబర్ సభ్యులకు నామినేషన్లు ప్రక్రియ ప్రారంభం కావడంతో సర్పంచి అభ్యర్థులు వార్డు మెంబర్ సభ్యులు నామినేషన్లకు వేయడానికి ముందడుగు వేస్తున్నారు. ఈ నెల 3 నుండి 5 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగడంతో బుధవారం మొదటిరోజు 24 గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు 30, వార్డు మెంబర్స్ నామినేషన్లు 24 వచ్చాయని ఎంపీడీవో పని చంద్ర తెలిపారు.



# కొత్తగట్టు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి చేరిక



**ఆత్మకూరు, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు కన్నం సరిత - సదానందం గారు, బొజ్జ మాలత చిరంజీవి కాంగ్రెస్ పార్టీలోకి రాజీనామా చేసి, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నూతనంగా చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి, వారిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. చేరికల సమయంలో మాట్లాడుతూ.. చల్లా ధర్మారెడ్డి గారు, బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని, పంచాయతి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు.

# అయ్యప్ప స్వామికి అభిషేకం

**శాయంపేట డిసెంబర్ 3 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలోని శబరిగిరీసుడు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి వినాయకునికి కుమారస్వామికి బుధవారం ఉదయం పాలు పెరుగు తేనె నెయ్యి పంచదార పంచామృతాలతో దేవాలయ చైర్మన్ గురుస్వామి సామల బిక్షపతి ఆధ్వర్యంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములు అభిషేకం నిర్వహించారు . అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో కందగట్ల రమేష్ మార్త సుమన్ గట్టు కిషన్ లోకబోయిన కుమారస్వామి బాసని బాలకృష్ణ కొత్తపెల్లి రవీందర్ సామల నాగరాజు వనం విశాల్ కోమటిరవి కమల్ ఉజ్జేతుల శ్రీకాంత్ ముల్కనూరి సంజయ్ భక్తులు పాల్గొన్నారు.



# పాలకుర్తి సర్పంచిగా బీజేపీ అభ్యర్థి కడుదుల మానస నామినేషన్



**పాలకుర్తి డిసెంబర్ 03 / ప్రజా జ్యోతి /** మండల కేంద్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బిజెపి అభ్యర్థి కడుదుల మానస నిరంజన్ రెడ్డి బుధవారం నామినేషన్ వేయడం జరిగినది. నామినేషన్ కు బిజెపి రాష్ట్ర నాయకులు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ బేతి సుభాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సౌద రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేదా రామ్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు శశిధర్ రెడ్డి, దొంగరి మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, నాయకులు కడుదల నిరంజన్ రెడ్డి, పబ్బ సంతోష్, మండల కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు గోనే అమరేందర్ లతో కలసి నామినేషన్ వేసినట్లు బిజెపి సర్పంచ్ అభ్యర్థి కడుగుల మానస నిరంజన్ రెడ్డి తెలిపారు.

# నేడు రాయపర్తి మండలంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి ఎన్నికల ప్రచారం

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్

**రాయపర్తి డిసెంబర్ 3 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలో గురువారం ఎర్రబెల్లి దయాకర్ రావు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని రాయపర్తి మండలం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మూనావత్ నరసింహ నాయక్ ఒక ప్రకటనలోతెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ04-12-2025 గురువారం రోజున ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం లి6:00 గంటల వరకు రాయపర్తి మండలంలో వివిధ గ్రామాలలోబీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు గ్రామాల్లో ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించనున్నరూ.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉదయం 7:00 గంటల నుండి బంధన్ పల్లి, ఏ కె తండా, దుబ్బ తండా, జయరాం తండా (ఎస్), సుభాష్ తండా, పన్యానాయక్ తండా, వంకుడోత్ తండా, జయరాం తండా (కె), ఎర్రకుంట తండా, జింకురామ్ తండా, తెట్టే కుంట తండా, జెతురం తండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించబడును.కావున ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయగలరు.

# స్థానిక సంస్థల ఎన్నికల ఎలక్షన్ కోడ్ అమలు

## గ్రామాల్లో రాత్రి బహిరంగ మద్యపానం,బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మడం చట్ట రీత్య నేరం

**- మద్యం పట్టుకుని సీజ్ చేసిన ములుగు ఎస్సై వెంకటేశ్వర రావు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున ఎలక్షన్ కోడ్ అమలులో భాగంగా రాత్రి సమయాలలో గ్రామాలలో పెట్రోలింగ్ చేసే పోలీస్ అధికారులకు సహకరించి బహిరంగ మద్యపానం చేయడం బెల్ట్ షాపులలో మద్యం అమ్మడం,ప్రభుత్వ నిషేధిత గుడుంబా అమ్మడం వంటివి వంటివి చేయకూడదని,అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర రావు తెలిపారు.అదేవిధంగా గ్రామాలలో బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మకాలను అరికట్టడం కోసం పోలీస్ స్టేషన్ సిబ్బందిని టీంలుగా విభజించి గ్రామాలలో తిప్పడం జరుగుతుందని పేర్కొన్నారు.ఆవిధంగా ఇప్పటి వరకు 08 బెల్ట్ షాపులపై,ముగ్గురు (3) గుడుంబా నిర్వాహకులపై బుధవారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి ములుగు మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఓటర్లు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. 1) ముఖ్యంగా సామాజిక మాధ్యమాలలో (సోషల్ మీడియా)ఎటువంటి విద్వేషకరమైన రెచ్చగొట్టే వాక్యలు చేయరాదు.అలాగే అలాంటి వాక్యలు ఎవరైనా చేసినట్లయితే వాటిని మరొకరికి షేర్ చేయరాదు. అలా చేసినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 2) బహిరంగగా మద్యపానం సేవించడం నిషేధం,అలా పట్టుబడితే వెంటనే ఓపెన్ డ్రింకింగ్ కేసు నమోదు చేయబడుతుంది. 3) ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున రాత్రి 10 గంటల సమయం తర్వాత ఎవరు గుంపులు గుంపులుగా గ్రామాలలో సంచరించరాదు. 4) ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి డీజేలు, ర్యాలీలు చేయరాదు.అలా చేయాలంటే సంబంధిత ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ పర్మిషన్ ఇచ్చిన తర్వాతనే చేసుకోవలెనని తెలిపారు.

# నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల పరిశీలనాధికారి



**పలిమెల డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా పలిమల మండలంలోని నామినేషన్ కేంద్రాలను బుధవారం రోజున జిల్లా ఎన్నికల పరిశీలన అధికారి ఫణీంద్ర రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని మరియు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోటు పాటులు లేకుండా నిర్వహించాలని మండల ఎలక్షన్ అధికారి ఎంపీడీవో కు తగు సలహాలు, సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్, రిటర్నింగ్ ఆఫీసర్లు సాయిరాం, గణేష్, పలిమల ఎస్సై రమేష్ మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# విద్యను అభ్యసించి ఉన్నత శిఖరం ఎదగాలి-

## ఎంఐఎస్ ఆఫీసర్ అక్కల రమేష్

**సంగెం,డిసెంబర్03(ప్రజాజ్యోతి):** విద్యాను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అక్కల రమేష్ అన్నారు.బుధవారం రోజున మండలంలోని గవిచర్ల మోడల్ స్కూల్ ఆవరణంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం పియు మేనేజర్ ఆయేషా నిర్వహణలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు 75 పరీక్ష ప్యాడ్లు అందించారు.అనంతరం మాట్లాడుతూ..విద్యార్థుల దశ చాలా కీలకమైనదనీ విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను ఎదగాలని విద్యార్థులు బాల కార్మికుడి ఉండకూడదని బాలలు 14 సంవత్సరాల నుంచి18సంవత్సరాలలోఉన్నటువంటి పిల్లలు ప్రమాదకరమైనటువంటి పనులైన యంత్రాల దగ్గర అధిక బరువు మోయకూడదని పదునైన పనిముట్లతో పనులు చేయరాదని సూచించారు.అంతేకాకుండా వ్యవసాయ రంగంలో తల్లిదండ్రులు దిగుబడి సాధించడం కొరకై రసాయన ఎరువులు,పురుగు మందులు వాడడం వల్ల పర్యావరణానికి వీణశనానికి గురవుతుందని అన్నారు.విద్యార్థులు అందరూ కూడా తమ తమ తల్లిదండ్రులకు ఈ పర్యావరణ కాపాడే ఉద్దేశంతో సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించి నాణ్యమైన దిగుబడులను సాధించే విధంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే బాధ్యత విద్యార్థులకుఉందనిసూచించారు.ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయుల ు ప్రసన్నలక్ష్మి,ఇంచార్జ్ విజేందర్ రెడ్డి,ఉపాధ్యాయుల బృందం ప్రజ్వల్ క్షేత్రసిబ్బందినాగరాజు,స్వరూప,జ్యోతి,భవాని,విద్యార్థినీ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ పత్రం దాఖలు చేసిన లింగమల్ల రాజమణి

**మహాముత్తారం,డిసెంబర్3.ప్రజాజ్యోతి:** మహాముత్తారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా లింగమల్ల రాజమణి-సడవలి రావు బుధవారం మొదటి నామినేషన్ పత్రం దాఖలు చేశారు. నామినేషన్ వేసే ముందు భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మేము సర్పంచిగా పోటీ చేయడానికి దళితుల ఆశాజ్యోతి ఆరాధ్య దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కరే అని అందుకే ఆ మహా వ్యక్తిని స్మరించుకోవడం జరిగిందన్నారు.మహాముత్తారం గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పాటుపడతామని ఓటరు మహాశయులు తమను ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.



# నివాళులర్పించిన సోదా రామకృష్ణ

**పరకాల, డిసెంబర్ 03, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డుకు చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ ఆకునూరి విజయ్ కుమార్ తల్లి ఆకునూరి దేవకరుణ సుందర్ రావు ఇటీవలే మరణించారు. ఈరోజు మూడవ దినం సందర్భంగా సి ఎస్ ఐ మిషన్ స్కూల్ దగ్గరలోని వారి గృహంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచిన పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , ఎస్సి విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్స్ ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు గూడెల్లి సదన్ కుమార్, ఎండి అలీ, మునిగంటి విష్ణువర్ధన్, బొచ్చు జెమిని, నాయకులు బొచ్చు కుమార్ , తదితరులు నివాళులర్పించారు.



# మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం




**హనుమకొండ, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో దివ్యంగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ ముఖ్య భూమిక పోషించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మెడికవర్ హాస్పిటల్స్ ప్రత్యేకంగా ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ షేబరిష్ ముఖ్య అతిథులుగా హాజరై దివ్యాంగుల ప్రతిభను అభినందించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ అనిత రెడ్డి, మెడికవర్ హాస్పిటల్స్ వైద్య నిపుణురాలు డాక్టర్ సునీత తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు కలెక్టర్ స్వయంగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ షేబరిష్ మాట్లాడుతూ దివ్యాంగుల శక్తి, పట్టుదల, ప్రతిభ మనందరికీ స్ఫూర్తి అని అన్నారు. సమాజం వారికి ఇవ్వాల్సింది కరుణ కాదు అవకాశాలని, ఆరోగ్యం, విద్య, ఉపాధి రంగాల్లో అవసరమైన ప్రోత్సాహం అందితే వారు సాధించలేనిది ఏదీ లేదు. ఈ దిశగా మెడికవర్ హాస్పిటల్స్ చూపిస్తున్న సేవాభావం అభినందనీయం అని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మెడికవర్ హాస్పిటల్స్ వైద్య నిపుణురాలు డాక్టర్ సునీత గారు మాట్లాడుతూ దివ్యాంగులు ఎన్నో అవరోధాలను అధిగమించి ముందుకు సాగుతున్న తీరు అసాధారణం. వారికి లభించే వైద్య, మానసిక మరియు సామాజిక సహాయాలు వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయి అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరంలో దివ్యాంగులకు ప్రాథమిక వైద్య పరీక్షలు, సాధారణ ఆరోగ్య తనిఖీలు, అవసరమైన చికిత్సా సూచనలు, అకస్మిక ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక సలహాలు అందించారు.

# బివిపి ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**- ఖాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి**



**హనుమకొండ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ) ట్రస్టు హైద్రాబాద్ వారు పేద విద్యార్థులను అక్కున చేర్చుకొని వారికి ఉపకార వేతనాలను అందించటం అభినందనీయమని ఖాజీపేట ఏసిపి పింగిణి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ లో బివిపి ఓరుగల్లు శాఖ ఆధ్వర్యాన బివిపి ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిరుపేద విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎసిపి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, తల్లిదండ్రులు గర్వపడేలా తమలక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. మార్పు అనేది ఒక్క వ్యక్తి పూనుకొంటేనే సాధ్యపడుతుందని, గాంధీ, అబ్దుల్ కలాం అజాద్ జీవితాలే నిదర్శమని ప్రశాంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులు స్వామి వివేకానందుని స్ఫూర్తితో తమ వ్యక్తిత్వ నిర్మాణం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన బివిపి తెలంగాణా ప్రాంత్ కార్యదర్శి శివరామక్రిష్ణ మాట్లాడుతూ ట్రస్ట్ ఛైర్మన్ అశ్వినీ సుబ్బారావు ఆలోచన మేరకు ట్రస్ట్ నుండి 600 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5వేల రూ.లు అందిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం హైద్రాబాద్ నగరంలో చదివే విద్యార్థులకు మాత్రమే 300 మందికి ఉపకార వేతనాలు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా హన్మకొండ వరంగల్ లోని పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థులకు ఒక్కోక్కరికి రూ.5వేలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో ప్రాక్టీసింగ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వీరభద్రం తో పాటు బివిపి బాధ్యులు చంచల్ అగర్వాల్, కె. సత్యనారాయణ, వెంకటక్ రెడ్డి, ఎం.సంతోష్ రెడ్డి వివేకానంద ప్రసాద్, ఏసి రామారావు, దామోదర్, రాములు, నివేదిత మరియు విద్యార్థుల పేరెంట్స్ (సింగిల్ మదర్) పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల మరమత్తులో జాప్యం లేకుండా చూడండి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్- ఎస్.వి వెహికల్ షో రూం లోని వాహనాల ఆకస్మికంగా తనిఖీ**

**- ట్రాన్స్ఫర్ స్టేషన్ లో కంపాక్టర్ లకు యుద్ధ ప్రతిపాదికన మరమత్తులు**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** వాహనాల మరమత్తులో జాప్యం లేకుండా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మమునూరు ప్రాంతంలో గల ఎస్ వి వెహికల్ షో రూం లో మరమత్తుల కోసం వచ్చిన బల్దియా వాహనాలను, పోతన నగర్ లోగల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ ఎస్వీ ఇంజనీరింగ్ వెహికల్స్ షో రూంలో మరమ్మతుల కోసం వచ్చిన బల్దియాకు చెందిన వాహనాలను ఆకస్మిక తనిఖీ చేపట్టి పరిశీలించి మాట్లాడుతూ వాహనాలను ఎంత సమయంలో రిపేర్ లు పూర్తి చేస్తున్నారని, వాహనాలకు ఎన్ని రకాల మరమత్తులు చేపడుతున్నారని యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వాహనాల మరమత్తులో జాప్యం లేకుండా చూడాలని షో రూంలో రిపేరింగ్ లో ఆలస్యం జరిగితే అట్టి ప్రభావం శానిటేషన్ పై పడుతుందని కావున బల్దియా వాహనాలు మరమ్మత్తులకు వచ్చిన తరుణంలో సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసి పంపించాలని కమిషనర్ అన్నారు. బల్దియా పోతన నగర్ లో నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సందర్భంగా అధికారులు 3 కంపాక్టర్ లు సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయాయని తెలియజేయగా కమిషనర్ మాట్లాడుతూ సంబంధిత దేవాజ్ఞ ఏజెన్సీ వెంటనే వాటికి మరమత్తులు పూర్తి చేసేలా చూసి చెత్త తరలింపులో జాప్యం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ లు మహేందర్, రవి కుమార్, మాధవి లత, ఏఈ లు సంతోష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండలంలో తొమ్మిది నామినేషన్లు దాఖలు




**చెన్నారావుపేట డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి ):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మూడో విడత నామినేషన్ల లో భాగంగా చెన్నారావుపేట మండలంలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. మండల వ్యాప్తంగా బుధవారం రోజున మొత్తం తొమ్మిది నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో సర్పంచ్ పదవులకు సంబంధించి జల్లి, జోజిపేట, లింగగిరి, కందిగడ్డ తండా, పత్తి నాయక్ తండా, తోపన్ గడ్డ తండా, ఎల్లయ్య గూడెం 7 నామినేషన్లు స్వీకరించబడ్డాయి. అలాగే వార్డు సభ్యుల పదవులకు సంబంధించి చెన్నారావుపేట, చెరువు కొమ్ము తండా 2 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

## బతుకమ్మ కుంట, మినీ స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 03 ( ప్రజాజ్యోతి) :** జనగాం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న బతుకమ్మ కుంట మినీ స్టేడియం అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుదవారం పరిశీలించారు. అభివృద్ధి నివేదికలు, పనుల పురోగతి, నాణ్యత, డిజైన్ అమలు, భద్రతా చర్యలు, పూర్తి చేయాల్సిన మిగిలిన పనులపై ఆయన సంబంధిత శాఖలతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఉపయోగకరంగా, మెరుగైన సదుపాయాలతో ఈ రెండు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ స్టేడియం యువతకు క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహకరంగా, ఆరోగ్యకర వాతావరణం కల్పించేలా ఉండాలి. పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జనగాం, ఈఈ ఆర్ అండ్ బి, డిఈ అండ్ ఏఈ మున్సిపల్, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు.ఎస్సై సాయిబాబు



**వర్ధన్నపేట, డిసెంబర్ 3(ప్రజా జ్యోతి):** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమంగా మద్యం నిల్వ మరియు అమ్మకాలు చేయకూడదు బెల్ట్ షాప్స్ నడవకూడదు. ఊర్లోని ప్రజలు ఎవరు కూడా సోషల్ మీడియాలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు గాని శాంతిభద్రలు భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు గాని చేయకూడదు, చేసినచో %వీ=ూ% గారి ముందు బైండోవర్ చేసి మరియు చట్టపరమైన చర్యలు తీసుకోబడును పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేటట్లు అందరూ సహకరించగలరని ఎస్ఐ సాయిబాబు అన్నారు. మీకు ఏదైనా సమస్యలు ఉంటే 100 డయల్ లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ 87126 85041, నంబర్ 87126 85215 కి పిర్యాదు చేయగలరుఅని అన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిపై ఎన్నికల అధికారులకు పిర్యాదు

**- నేరచరిత్ర ను గోప్యంగా ఉంచాడని ఆరోపణ- వివిధ పోలీస్ స్టేషన్ల లో పదికి పైగా నమోదైన కేసులు**

**- సెల్ఫ్ డిక్లరేషన్ లో పొందుపర్చని కేసుల వివరాలు- నామినేషన్ ను తిరస్కరించాలని ఆధారాలతో అధికారులకు వినతి- పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎన్నికల అధికారులపై మండిపాటు**




**వెంకటాపూర్ డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ కొనసాగిన విషయం తెలిసిందే.కాగా బుధవారం వెంకటాపూర్ మండలంలో ఎన్నికల అధికారులు స్క్రూటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అయితే మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన పోషాలు సర్పంచ్ అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ పత్రాల్లో ఎన్నికల నియమాల ప్రకారం స్థిర ఆస్తుల, నేర చరిత్ర ను సెల్ఫ్ అఫడవిట్ లో తెలియజేయాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా తన నేర చరిత్ర ను గోప్యత పాటించాడు. ఆ విషయం తెలుసుకున్న మిగతా సర్పంచ్ అభ్యర్థులు బుధవారం వెంకటాపూర్ మండల కేంద్రం చేరుకొని పోషాలు పై లిఖితపూర్వకంగా ఆర్ఓ కి ఫిర్యాదు చేయడంతో పాటు ఆయన చరిత్రకు సంబంధించిన పూర్తి ఆధారాలను అందజేశారు. అయినప్పటికీ సంబంధిత ఎన్నికల అధికారులు అదేమీ పెద్ద నేరం కాదన్నట్టుగా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్ పత్రంలో తన నేరచరిత్రను పొందుపరచక పోవడం నేరమని ఎన్నికల నియమాలి ప్రకారంగా ఎన్నికల సంఘం అధికారులను తప్పుదోవ పట్టించడమేనని పేర్కొన్నారు. అయినప్పటికీ ఎన్నికల అధికారులు పోశాలుకు ఎందుకు మద్దతిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఆర్వో ఈ అంశంపై చర్యలు తీసుకోకపోతే ఆర్డీవో తో పాటు జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు వారు వెల్లడించారు. అవసరమైతే ఈ అంశంపై కోర్టుకు కూడా పోయేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మిగతా సర్పంచ్ అభ్యర్థులు పేర్కొంటున్నారు. వాస్తవానికి ఒక అభ్యర్థి పై ఎలిగేషన్ వచ్చిందంటే మండల స్థాయి అధికారి ఎంపిడిఓ తో పాటు స్థానిక ఎస్సై పిలిపించి సదరు అభ్యర్థి నేర చరిత్రకు సంబంధించిన వివరాలను సేకరించాల్సి ఉంటుందని అలా కాకుండా ఎన్నికల అధికారులు సొంత నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు. ఆరోపణ నేపథ్యంలో సదురు అభ్యర్థి ఎలాంటి కేసులు లేవని సర్టిఫికెట్ తీసుకురావాల్సి ఉంటుందని అలాంటిదేమీ చెప్పకుండా తాత్సారం చేయడం సరికాదని వారు మండిపడ్డారు. ఏదేమైనా వెంకటాపూర్ మండలంలో ఈ అంశం బుధవారం చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ అభ్యర్థి పోశాలు పై రేగొండ, ఘనపూర్, హసన్ పర్తి, కేయూ, ఎనమాముల పోలీస్ స్టేషన్లలో పలు కేసులు ఉన్నాయని, పలుమార్లు జైలుకు సైతం పోయి వచ్చాడని తోటి అభ్యర్థులు ఆరోపిస్తున్నారు.

# హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలి

**బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**




**నర్సంపేట డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు, జిల్లా పార్టీ మేరకు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం దగ్గర సీఎం రేవంత్ రెడ్డి హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి సీఎం వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి హిందువులపై చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. హిందువుల గౌరవాన్ని అవమానించేలా చేసిన ఈ అనుచిత వ్యాఖ్యలపై సీఎం వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని స్పష్టం చేశారు. సీఎం నర్సంపేట పర్యటనకు వచ్చేముందు నర్సంపేట లోని హిందూ బంధువులకు అందరికీ క్షమాపణ చెప్పిన తర్వాతే నర్సంపేట పర్యటనకు రావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో....వనపర్తి మల్లయ్య, కుంభం కోమల్ రెడ్డి శీలం సత్యనారాయణ, మల్యాల సాంబమూర్తి,పొనుగోటి రవీంద్ర చారి, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత,కందికొండ శ్రీనివాస్, కేసరి సాంబరాజు,బట్టు మదన్, వరంగల్ జిల్లా యువ మోర్చా నాయకులు అచ్చ దయాకర్, జూలూరు మనీష్ గౌడ్,ఎర్ర రాజు, పల్లకొండ శ్రీను, పట్టణ ఉపాధ్యక్షులు విజయ్ సింగ్,కాసుల నాగేంద్ర బాబు, ముత్యాల శ్రీనివాస్,శివ, చిలువేరు అన్వేష్, నర్సంపేట పట్టణ, రూరల్ బిజెపి, యువ మోర్చా నాయకులు అందరూ పాల్గొన్నారు

# వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ కు సన్మానం



**వరంగల్ సిటీ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వరంగల్ నగరంలోని కే ఏం సి ఆడిటోరియంలో బుధవారం దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల ఫోరం నాయకులు బండి చక్రపాణి, గై సతీష్, మహేందర్, గోపి, బత్తిని రాజు, సాదిక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి) :** జవహర్ నవోదయ విద్యాలయ 2026-27 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు వరంగల్ జిల్లాలో నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ నెల 13వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించనున్నట్లు విద్యాలయ ప్రధానాచార్యులు బి. పూర్ణిమ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రవేశ పరీక్షకు 5648 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, ఈ ప్రవేశ పరీక్షను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 28 సెంటర్లలో నిర్వహించుటకు కావాలసిన ఏర్పాట్లను జవహర్ నవోదయ విద్యాలయ, వరంగల్ వారు ఏర్పాట్లు చేసినట్లు, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆన్ లైన్ లో హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని, అభ్యర్థులు సంబంధిత వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొనేటప్పుడు వచ్చిన రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీని సమర్పించి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు విద్యాలయ హెల్ప్ లైన్ నెంబర్ 9110782213 కి ఫోన్ చేసి తమ వివరాలు తెలిపి హాల్ టికెట్ ను పొందవచ్చును అని విద్యాలయ ప్రధానాచార్యులు బి.పూర్ణిమ తెలిపారు. •

# వాట్సాప్‌లో రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు

**నల్లబెల్లి ఎస్సై వడిచర్ల గోవర్ధన్**



**నల్లబెల్లి/ డిసెం 3( ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా ఉన్న పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని నల్లబెల్లి ఎస్సై వడిచర్ల గోవర్ధన్ స్పష్టం చేశారు.బుధవారం ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున వాట్సాప్ గ్రూపుల్లో ప్రత్యర్థులపై అసభ్యకర వ్యాఖ్యలు, మనోభావాలను దెబ్బతీసే రాతలు వీడియోలు పెడితే సంబంధిత వ్యక్తులతో పాటు గ్రూప్ అడ్మిన్లపైకూడాకేసులునమోదవుతాయని హెచ్చరించారు.మండలంలోని బెల్ట్‌షాపులు, అక్రమ మద్యం విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రచారం చేయాలని సూచించారు.ఓటర్లను డబ్బు, బహుమతులు, మద్యం ద్వారా ప్రభావితం చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. భారీ వాహన ర్యాలీలు అనుమతి లేకుండా నిర్వహించరాదని, రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి ప్రచారం నిషిద్ధమని హెచ్చరించారు. అధిక శబ్దంతో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వాడినా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గోవర్ధన్ స్పష్టం చేశారు.

# 'ఎగ్ కార్ట్' ను ప్రారంభించిన వినీత్ రావు



**వరంగల్ సిటీ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేట ప్రాంతంలోని దుర్గ టిఫిన్ సెంటర్ లో "నెక్ ఎగ్ కార్ట్" ను ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం టిఫిన్ సెంటర్ నిర్వాహకులు చాపల నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ నుంచి తూర్పు నియోజకవర్గం లో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూతను అందించేందుకు, స్వశక్తితో పనిచేస్తున్న ప్రజలకు 'నెక్' వారి 'ఎగ్ కార్ట్' ను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఉపాధిని పెంచుకొని ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు బక్కి రంజిత్, తాళ్లపెల్లి అర్జున్, గంధ్రాతి కుమార్, శ్రీ రామోజు మోహన చారి, అరె కార్తీక్, దుదే పరమేష్, దుబ్యాల అశోక్, బోయిని రాజు, ముత్తునేని విజయ్ చందర్, గాదె రాకేష్, ఆవునూరి రంజిత్, ఇటికల మధు, సుదీర్, ఇంద్రసేనా, సాయి, నిహిల్, విదుర్, పందు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలి

- దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు- ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది

- వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉంది

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని,ప్రపంచ వేదికపై మన దేశకీర్తిని చాటిన ఘనత దివ్యాంగులదని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీఒక్కరికీ ఉందని ములుగు జిల్లాకలెక్టర్ దివాకర అన్నారు.బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక పురోగతిని ముందుకుతీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నేపథ్యంతో ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దివాకర దివ్యాంగుల హక్కులు, అవకాశాలు,సామాజిక బాధ్యతలపై ముఖ్య సందేశాన్ని అందించారు.ఈసందర్భంగాకలెక్టర్మాట్లాడుతూ..దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని,ప్రపంచ వేదికపై మన దేశకీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు. వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో తెలిపిన పలు డిమాండ్లపై కలెక్టర్ స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దివ్యాంగులు ఉపాధి హామీ లో కూడా నిర్దేశించిన లక్ష్యం మేరకు పనిదినాలు పూర్తి చేయాలని,అలాగే దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయి. వాటిని వినియోగించుకొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని దివ్యాంగులకు సూచించారు. ములుగుజిల్లాలో దివ్యాంగుల విద్య,ఆరోగ్యం,ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ మాట్లాడుతూ..అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తుందని,అందులో భాగంగానే దివ్యాంగుల సామర్థ్యాలు,ప్రతిభను వెలికి తీసేవిధంగా ఇలాంటి వేదికలను ఏర్పాటుచేయడం దివ్యాంగుల పురోభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.మన సమాజం మరింత సమగ్రతతో, అభివృద్ధి దిశగా సాగాలంటే దివ్యాంగులను ప్రోత్సహించడం,వారి కోసం సౌకర్యాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా సంక్షేమాధికారి తుల రవి స్వాగతోపన్యాసం చేస్తూ దివ్యాంగులు దైవంతో సమానం అని,వారు విభిన్న ప్రతిభాపాటవాలు కలిగిన వారని అన్నారు.మహిళలు, పిల్లలు,దివ్యాంగులు,వయో వృద్ధులు,ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు దివ్యాంగులకు అందించిన సేవలను వివరించారు.దివ్యాంగుల కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని,అర్హులైన దివ్యా%శీ%గులు వాటిని వినియోగించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని కోరారు.అనంతరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటి వరకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు.డిఆర్డీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దివ్యాంగులు తాము ఒంటరి అన్న భావనలో ఎప్పుడూ ఉండరాదని,సమాజం కూడా వారికి తోడుగా,వారి ఎదుగు దలలో అండగా నిలవాల్సిన అవసరముందని అన్నారు. ప్రభుత్వం కూడా ఈ రోజు కార్యక్రమ ముఖ్య నేపథ్యం అయిన సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నినాదం స్ఫూర్తిగా డిఆర్డీఏ ద్వారా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతు%శీ%దని,తద్వారా దివ్యాంగులు ఐక్యతతో వారి సమస్యలపైన చర్చించుకునే వీలుండడంతో పాటు, ఎవరిపైనా ఆధారపడకుండా ఈ సంఘాల ద్వారా దివ్యాంగులు అంతా కలిసికట్టుగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు.అలాగే దివ్యాంగులైన చిన్నారుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే డిఆర్డీఏ ద్వారా ఏటూరు నాగారం %ఆ% మంగపేట మండలాల్లో దివ్యాంగుల కొరకు ప్రత్యేక నైబర్ హుడ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని,వీటిల్లో ఒక స్పీచ్ థెరపిస్ట్,ఫిజియో థెరపిస్ట్, కౌన్సిలర్ లు ప్రతినెల 1వ,16 వ తేదీలలో మంగపేటలో అలాగే 8 వ,23వ తేదీలలో ఏటూరునాగారంలో అందుబాటులో ఉంటారని అన్నారు.జిల్లాలో అవసరమున్న దివ్యాంగులు ఈ సదుపాయాలనువినియోగించుకోవాలని సూచించారు.అనంతరం దివ్యాంగుల సంక్షేమం కోసం డిఆర్డీఏ ద్వారా జిల్లాలో చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యా%శీ%గుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీనివాస్ సంయుక్తంగా మాట్లాడుతూ..దివ్యాంగులు ఆత్మన్యూనతతో కాకుండా ధైర్యంగా లక్ష్యం వైపు అడుగు వేయాలని సూచించారు. ఒకప్పుడు సమాజంలో దివ్యాంగులు అంటే చిన్న చూపు ఉండేదని,సామాజిక అభివృద్ధి,అందరూ చదువు కోవడంతో ముఖ్యంగా దివ్యాంగుల్లో తమ హక్కులపై స్పష్టమైన అవగాహన,ఆత్మ గౌరవంపై బలమైన పట్టుదల ఏర్పడిందన్నారు.దివ్యాంగుల సంరక్షణ,అభివృద్ధి,సంక్షేమం కొరకు 2016 సంవత్సరంలో ప్రత్యేక చట్టాన్ని చేయడం జరిగిందని,ఈ చట్టాన్ని దివ్యాంగులు తప్పక వినియోగించుకోవాలని సూచించారు.అలాగే దివ్యాంగుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,ఈ చట్టంపై క్షేత్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని,బ్యాంక్ తో సంబంధం లేకుండా ప్రభుత్వం నేరుగా ఋణాలు మంజూరు చేసేలాచూడాలని, దివ్యాంగులకు ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని. సదరం క్యాంపులో దివ్యాంగ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని వారి డిమాండ్లతో కూడిన వివిధ అంశాలను జిల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.అలాగే దివ్యాంగులలో ఉన్న ప్రతిభ ను వెలికి తీసేలా జిల్లాలో దివ్యాంగులకు క్రీడలు,ఇతర స్ఫూర్తివంతమైన కార్యక్రమాలు నిర్వహించిన డిడబ్ల్యూఓ,డిఆర్డీఓలకు ధన్యవాదాలు తెలిపారు.ఆ తదుపరి దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమం %ఆ% వారి ఎదుగుదల కోసం అంతా కట్టుబడి ఉంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిచేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.తదనంతరం గతవారం జిల్లాకేంద్రం మలో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు అందరికీ ముఖ్య అతిథి చేతుల మీద మెడల్స్, బహుమతులు మరి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ,ఏపిడిలు, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పూజరి మాణిక్యం,కనకం రాజు, సంఘం సభ్యులు,జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కార్యక్రమ ఇంచార్జ్ నాగేంద్ర,కొర్ర శంకర్, మహమ్మద్ మీర్జాబేగ్,ఎఫ్ఆర్ఓగణేష్,డిసిపిఓఓంకార్,డిసిపియు,సిహెచ్ఎల్, సఖి విభాగాల సిబ్బంది, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బేగ్లూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం నాడు కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్వగృహంలో సీనియర్ నాయకులు కట్క%శీ% అశోక్ సమక్షంలో బిఆర్ఎస్ కార్యకర్తలు కొయ్యల రాము,కొయ్యల లక్ష్మణ్, కొయ్యల దాసు, కొయ్యల రమేష్, కొయ్యల సంతు, కొయ్యల సుమన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముల్కల పోచమల్లు, మాజీ సర్పంచ్ రాజయ్య, మాజీ సర్పంచ్ కొయ్యల పోచయ్య, మాజీ ఎంపీటీసీ కొయ్యల శంకరయ్య , మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత సెంటర్లో న్యాయ విజ్ఞాన సదస్సు

### పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జ్ సుచరిత

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 03 ( ప్రజాజ్యోతి) :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,(జిల్లా కోర్టు) బుదవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత సెంటర్లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించటము జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సుచరిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించటం జరిగినది, 1992 నుండి ప్రతి సంవత్సరము డిసెంబరు మూడవ తారీఖున ఐక్యరాజ్యసమితి రూపొందించిన ఈ ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించటం జరుగుతున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సుచరిత మాట్లాడుతూ మీ శరీర లోపాల గురించి ఆలోచించవద్దు ఏదైతే మనము చేయ గలమో దానిమీదనే శ్రద్ధ మరియు శక్తిని ఉపయోగించి గొప్ప వారీగా మారవచ్చు అని అన్నారు. దివ్యాంగులకు సరియైన శిక్షణ ఉంటే గొప్ప స్థాయికి చేరుకోవచ్చు అని అన్నారు. ప్రభుత్వము నుండి ఎన్నో పథకాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు. అలాగే న్యాయపరంగా మా న్యాయస్థానాలు మీకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులతో పాటు వచ్చిన తల్లిదండ్రులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సుచరిత తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి జి శశి, ఎంఈఓ హెడ్మాస్టర్ శంకర్ రెడ్డి, మానసిక డాక్టర్ లిఖిత, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం రవీంద్ర, భరోసా సెంటర్ దయామణి (అడ్వకేట్), ఎస్ రాములు హెడ్మాస్టర్, వి శోభారాణి పాల్గొన్నారు.ద

## ఆదర్శ వివాహం చేసుకున్న దివ్యాంగులకు ఘన సన్మానం



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 3:** ప్రపంచ వికలాంగుల ది నో త్ స వ % శీ % సంధర్భంగా ఆదర్శ వివాహం చేసుకున్నదంపతులకు బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ జడ్జి అఖిల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో గణపురం మండలం పరశురాం పల్లి గ్రామానికి చెందిన జిట్టబోయిన ప్రశాంత్ రమ, ఉడుత తిరుపతి లక్ష్మి దంపతులు ఉన్నారు. తమను సన్మానించిన ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తున్నాం

**ఎంఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



**వర్థన్నపేట డిసెంబర్ 3, ప్రజా జ్యోతి :** వర్దన్నపేట మండలం, కట్రీయాల గ్రామములో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుల్తాన్ దుర్గమ్మ తో పాటు10 వార్డు సభ్యుల గెలుపే లక్ష్యంగా కట్ర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలం కలిసికట్టుగా సమన్వయంతో పని చేస్తున్నామని అందులో భాగంగానే గురువారం గ్రామానికి చెందిన నాంపెల్లి అయోధ్య కి రెండు వేళ్లకు గాయమై జ్వరం వచ్చిన విషయం తెలుసుకొని పరమర్శి, బరోసా కల్పించారు. గ్రామంలో 1మరియు6 వార్డులలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు అందరు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దర్గమ్మ సుల్తాన్ తో పాటు వార్డ్ మెంబర్స్ అభ్యర్థులను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్దన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్ మరియు మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ల గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్ ఇంటి వద్ద అభ్యర్థి సుల్తాన్ దర్గమ్మ తో పాటు 10 మంది వార్డు మెంబర్ అభ్యర్థులు గ్రామము లో గతములో 15 సంవత్సరాలు పరిపాలించి గ్రామ అభివృద్ధి పనులు మర్చి ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ సొమ్ము ఏ విధంగా దుర్వినియోగం చేశారో అనే అంశంపై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ,గ్రామములో తీగల సునీత గౌడ్ ఇంటి వద్ద నుండి సమ్మెట రవి ఇంటి వరకు సైడ్ డ్రైనేజ్ కాలువలు ఉండే అప్పుడు ఉన్న గ్రామ పాలకులు పూర్తి స్థాయిలో తొలగించి మళ్ళీ నిర్మించకపోవడం వలన మొన్నటి బారి వర్షాలకు మురుగు నీరు బజార్లలో చేరి ఇండ్లలోకి పోవడం వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.గ్రామములో కులానికి ఒక్క కమిటి హాలులు కట్టి ఇస్తామని చెప్పి ఒక్క కమిటి హాలు కూడా ఇవ్వలేదు.పల్లె ప్రకృతి వనం పేరట ఏ మాత్రం ఉపయోగం లేని పెరమండ్ల కుంటలో నిర్మించారు,మరియు మరో ప్రకృతి వనం ఉరికి రెండు కిలోమీటర్ల దూరంలో నిర్మించారు అది కూడా ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు కానీ వాటి పేరు మీద వచ్చిన డబ్బులు మాత్రం దుర్వినియోగం చేశారు.గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి సర్కారు హయాంలో పశుల వైద్యం కోసం రెండు రూములు కట్టడం జరిగింది.2014 లో బి.ఆర్.ఎస్. ప్రభుత్వం రావడం వలన 10 సంవత్సరాలు సర్పంచ్ లుగా ఏలినవారు పూర్తిగా విస్మరించడం జరిగింది.గ్రామంలో శివాలయం అభివృద్ధి చేస్తామని గత సర్పంచ్ వారి ప్రమాణ స్వీకారం రోజు శబధాం చేసి పూర్తిగా విస్మరించడం జరిగింది.ఎస్సీ కాలనీకి నీరు సప్లయ్ చేసే బావికి ఒడలు నిర్మించలేని దౌర్భాగ్యం గత ( సర్పంచ్)పాలనలో ఇవ్వన్నీ గ్రామ ప్రజలకు తెలుసు.నేడు గ్రామములో 10 వార్డులూ ఉంటే 10 ఏండ్లు పాలన చేసినోళ్ళకు పూర్తి స్థాయి అభ్యర్థులు దొరకక కొన్ని చోట్ల అభ్యర్థులను పెట్టలేదు అంటే బి.ఆర్.ఎస్. పార్టీ ఎంత దిగజారిపోయిందో దిన్ని బట్టి అర్థం అవుతుంది.కానీ ఈ రెండు సంవత్సరాల కాలములో నియోజకవర్గ కేంద్రములో ఎమ్మెల్యే నాగరాజు అభివృద్దే లక్ష్యంగా పని చేస్తూ 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిల్ స్కూల్, కట్రియాల గ్రామానికి 100 పడకల ఆసుపత్రి రావడం జరిగింది.సబ్ కోర్ట్ ,క్రీడా మైదానం రావడం జరిగింది.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న లిరైతు భరోసా ద్వారా సంవత్సరానికి ఎకరానికి 12000/- పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, తెల్ల రేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమములో ,మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాటికాయాల కుమారస్వామి,కొండేటి మధుకర్,ఎండి వలి పాషా, 1 వ,వార్డు సభ్యులు నాంపెల్లి రవీందర్,2 వ వార్డు సభ్యులు రషీద్,3 వ వార్డు సభ్యులు ,4 వ వార్డు సభ్యులు చేవ్వల్ల సమత,7 వ వార్డు సభ్యులు ఎలికట్టే చిన్న రాజు,8 వ వార్డు సభ్యులు ఇటికాల శ్రీలత,9వ, వార్డు సభ్యులు ఇటికాల రాజేశ్వరి.కార్యకర్తలు ఎండి వలి పాషా, మిట్టపల్లి వెంకన్నా,చెవ్వల్ల సాయిలు,చిక్కొండ రాజు,బండారి శ్రీనివాస్ గౌడ్,బండారి వెంకన్నా గౌడ్,గ్యార భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్తను వేరుగా అందించడం ప్రజల బాధ్యత

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- కమిషనర్ తో కలిసి 38,42 డివిజన్ లలో చెత్తను వేరుగా అందించడంపై అవగాహన కల్పన**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** తడి, పొడి చెత్తను వేరుగా అందించడం ప్రజల బాధ్యత అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. తడి పొడి చెత్త ను వేరుగా స్వచ్ఛ ఆటో కు అందించే ప్రక్రియలో భాగంగా “చేయి చేయి కలుపుదాం – తడి పొడి చెత్త ను వేరు చేద్దాం.. స్వచ్ఛ వరంగల్ ను నిర్మిద్దాం” లక్ష్యంతో బుధవారం వరంగల్ పరిధి 42వ డివిజన్ రంగశాయిపేట, 38వ డివిజన్ ఖిలా వరంగల్ ప్రాంతాల్లోని పలు కాలనీల్లో క్షేత్ర స్థాయిలో అవగాహన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని స్థానికులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్ లలో ప్రతి గృహం నుండి తడి పొడి చెత్తను వేరు చేసి అందించాలని, కమిషనర్ తాను నేరుగా ప్రజల వద్దకు వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందని అన్నారు. ఇందుకోసం నగర వ్యాప్తంగా 66 డివిజన్ లలో ప్రతి డివిజన్ కు ముగ్గురు వాలంటీర్స్ చొప్పున ప్రతి స్వచ్ఛ ఆటోకు ఒకరిని నియమించి తడి పొడి చెత్త ను వేరు చేసి అందించేలా సూచించడం జరుగుతోందని తెలిపారు. తడి పొడి చెత్త ను కలిపి అందజేయడం వల్ల పర్యావరణానికి ప్రజలకు అనేక అనర్థాలు కలుగుతాయని గృహిణులకు తెలియజేశామని, చెత్త ను వేరు చేసి అందించడానికి తడి ,పొడి చెత్త కు వేరు వేరు గా డబ్బాలు ఏర్పాటు చేసుకొని వేరుగా అందించాలని అన్నారు. వాలంటీర్లు ఇట్టి ప్రక్రియపై పూర్తి స్థాయిలో చైతన్యం కలిగిస్తారని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, టి ఎం సి రమేష్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, ఆస్కి ప్రతినిధులు డా.రాజ్ మోహన్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**జనగామ డిసెంబర్ 2: ప్రజాజ్యోతిః** జనగామ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని భవిత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా సంస్థ బాధ్యతాధికారి సుచరిత మాట్లాడుతూ అంగవైకల్యం లోపం కాదని, సంకల్పం మరియు పట్టుదల ఉన్నప్పుడు ఏ అడ్డంకి ఎదురైనా దాటిపోవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తనలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసుకుని జీవితంలో సాధన చేయాలని సూచించారు.భరోసా కేంద్రం ప్రతినిధులు ప్రస్తుత కాలంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ తల్లిదండ్రులు పిల్లలను అర్థం చేసుకుని మరింత జాగ్రత్తగా చూడాలని సూచించారు. కష్టాలను ధైర్యంగా ఎదుర్కొనే నైపుణ్యాన్ని పిల్లల్లో పెంపొందించాలి, ప్రోత్సాహంతో ముందుకు నడిపించాలని చెప్పారు.కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి శశి, సహాయ మార్గదర్శక అధికారి సత్యనారాయణ మూర్తి, మండల విద్యా అధికారి శంకర్ రెడ్డి, భరోసా కేంద్రం న్యాయ సలహాదారు దయామణి, సమన్వయకర్త సుధా, జిల్లా న్యాయ సేవా సంస్థ తరపు న్యాయవాది రవీందర్, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు పాల్గొన్నారు. అదనంగా పాఠశాల సిబ్బంది, ప్రత్యేక విద్యాభ్యాస ఉపాధ్యాయులు శోభారాణి, మాన్విత తదితరులు హాజరయ్యారు.

# పోలీస్ స్టేషన్ లో న్యాయం జరుగుతుందని ప్రజలకు భరోసా కలిగించాలి

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని ఏ జె మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సన్నిహిత రిసెప్షన్ ప్రాంగణాన్ని పోలీస్ కమిషనర్ బుధవారం ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ కి పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు గౌరవమర్యాదలు తీసుకువచ్చే విధంగా అధికారులు, సిబ్బంది వ్యవహరించాలని, రౌడీ షీటర్ల పట్ల మేతక ధోరణితో వ్యవహరించవద్దని సూచించారు. ఫిర్యాదులు వచ్చిన తక్షణమే స్పందించాలని, నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని సీపీ అధికారులకు, సిబ్బందికి సూచించారు. చివరగా సీపీ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి కవిత, ఏసీపీ శుభం ప్రకాష్, ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ తో పాటు ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# రామాతీర్థంలో నామినేషన్ల పరిశీలన

**ఎన్నికల పరిశీలకురాలు బాలమయాదేవి సమీక్ష**



**నల్లబెల్లి/డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండలం రామాతీర్థం గ్రామంలో నామినేషన్ల పరిశీలనను ఎన్నికల పరిశీలకురాలు బాలమయాదేవి, ఐఏఎస్ బుధవారం సమీక్షించారు. నామినేషన్ల స్వీకరణ, పత్రాల పరిశీలన వంటి అంశాలపై ఆమె అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా విధులు నిర్వహించాలని పరిశీలకు రాలు అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీఓ శుభనివాస్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కృషి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి- సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి**

**- కే ఏం సి ఎన్నారై ఆడిటోరియంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** దివ్యాంగుల సంక్షేమానికి, సాధికారతకు కృషి చేస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నగరంలోని కాకతీయ మెడికల్ కాలేజ్ ఎన్నారై ఆడిటోరియం హాల్ నందు జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగులు అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, చాలా ప్రతిభావంతులని తెలిపారు. వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులు అందరూ సంఘాలుగా ఏర్పాటు అవ్వాలని, ప్రతి సంఘంలో ఐదుగురు నుండి 15 మంది వరకు ఉండాలన్నారు. సంఘంలో చేరిన దివ్యాంగ సభ్యులకు మాత్రమే డి.ఆర్.డి.ఏ తరుపున ఒక్కొక్క సంఘానికి 20 లక్షల దాకా బ్యాంకు నుండి లోన్లు ఇప్పటించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా సంక్షేమ శాఖ ద్వారా జరిగే ప్రతి సంక్షేమ పథకాలను దివ్యాంగులు అందరూ కూడా ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులకు అందే ప్రయోజనాలని పలు సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఇటీవలే దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం వచ్చిన నోటిఫికేషన్ లో భాగంగా అర్హత కలిగిన దివ్యాంగులను జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగిందని, త్వరలో ఎంపిక చేసిన దాని ఆధారంగా వారికి పరికరాలు అందిస్తామని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి (డి ఆర్ డి ఏ) మాట్లాడుతూ, ఫిబ్రవరి 2025 వరకు దివ్యాంగుల కొరకు సదరం సర్టిఫికెట్ ఇచ్చారని ఆ తదుపరి అనగా మార్చ్ 2025 నుండి సదరం బదులు యూ డి ఐ డి ( యూనిక్ డిజబిలిటీ ఐడెంటిటీ కార్డు) జారీ చేస్తున్నామని తెలిపారు. ఇందులో ఇంతకుముందు ఏడు రకాల వైకల్యాలు ఉండేవని ఇప్పుడు అవి 21 రకాలుగా మార్పు చేసి యు డి ఐ డి ఇస్తున్నామని తెలిపారు. వైకల్యం కలిగిన దివ్యాంగులు మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని ఎంజీఎం హాస్పిటల్ మరియు రీజనల్ కంటి హాస్పిటల్ నందు డాక్టర్ల ద్వారా అర్హత కలిగిన వారికి ప్రాసెస్ చేయడం జరుగుతుంది. వారికి పోస్టు ద్వారా యూ డి ఐ డి కార్డు రావడం జరుగుతున్నది. దీనిని వైకల్యం కలిగిన దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని యు డి ఐ డి కార్డు పొందాలని



తెలిపారు. సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ ప్రతి జిల్లా లోని ఒక హాస్పటల్ కి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని, అందులో భాగంగా వరంగల్ జిల్లాలోని దివ్యాంగుల కొరకు ఎంజీఎం హాస్పిటల్ లోని ఒక భవనంలో ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి వీటిని ఉపయోగిస్తామని తెలిపారు. దీనికోసం కలెక్టర్ తో మరియు ఎంజీఎం సూపరెంట్ తో మాట్లాడి ఉపయోగిస్తామని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలోని దివ్యాంగులు దివ్యాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసే దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలలో చేరాలని, అందులో ఉన్నవారికి మాత్రమే బ్యాంకు ద్వారా లోన్లు మంజూరు చేపించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులు అందరూ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే తదనంతరం జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులకు మరియు వరంగల్ జిల్లాలోని విశిష్ట సేవలు అందిస్తూ మరియు పలువురికి ఆదర్శంగా ఉన్న ఆరుగురు దివ్యాంగులకు సన్మానం చేయడం జరిగింది. ఈ నెల 29న నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి మరియు రెండవ బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. పాల్గొన్న దివ్యాంగుల అందరికీ భోజన సదుపాయం కూడా కల్పించడం జరిగింది. కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, డీఈవో రంగయ్య నాయుడు, డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సాత్విక, లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలీ రాజు, డి వై ఎస్ ఓ అనిల్ కుమార్, పిడి మెప్మా రేణుక మరియు ఇతర జిల్లా అధికారులు మరియు సిబ్బంది, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, డి ఆర్ డి ఏ సిబ్బంది, జిల్లా దివ్యాంగుల కమిటీ మెంబర్లు, పలు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, దివ్యాంగ విద్యార్థులు, జిల్లా నలుమూలల నుండి దాదాపు 500 మంది దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ హనుమద్ వ్రతం

**ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 3.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో మార్గశిర మాస త్రయోదశి సందర్భంగా బుధవారం శ్రీకృష్ణ మందిర్ భక్తులచే శ్రీ హనుమద్ వ్రతము ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమం ఉదయం 7 గంటలకు ఆలయం ప్రదక్షిణలతో ప్రారంభించి శ్రీ ఆంజనేయ స్వామి వారి మూలవిరాట్ కు, పరివార దేవతలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆ తర్వాత శ్రీమద్భగవద్గీతలోని శ్లోకాలతో హవన యజ్ఞ కార్యక్రమం, హనుమత్ వ్రతము భక్తుల ఆనంద ఉత్సవాల మధ్య ఎంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు దేవాలయ కమిటీ



తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నాగపురి సమ్మన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ చల్ల రేణుక, చీకటి స్వప్న, ఐలి శారద, బాలాజీ, రచ్చ రాజు, మేనం ప్రవీణ్, కోటి, భరత్ కుమార్, సంతోష్, పవన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చి గెట్ నిర్మాణంలో నాణ్యత లేవి

**కనీసం క్యూరింగ్ కూడా లేకపాయే**

**భూపాలపల్లిజిల్లాస్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాంగణ ముక ద్వారానికోసం 37 లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న ఆర్చి గేటు నిర్మాణంలో నాణ్యత పాటించడం లేదంటు భక్తులు ఆరోపిస్తున్నారు. కాళేశ్వరం పేరుతో 37లక్షల నిధులు అభివృద్ధి కోసం అధికారులు కేటాయిస్తే దానిని



కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకోవడానికి తప్ప అభివృద్ధి పనులలో కనీసం నాణ్యత పరిణామాలు పాటించకపోవడం విడ్డూరం మండల కేంద్రంలో ఆర్చి గేట్ నిర్మాణంలో భాగంగా నాణ్యత లోపిస్తున్నట్లుగా కనీసం క్యూరింగ్ కూడా చేయకపోవడం ఏంటని భక్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటివి జరుగుతున్నాయని అధికారులు అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కాళేశ్వరం ఆర్చ్ గేట్ నిర్మాణంలో ఎలాంటి అలసత్వం వహించకుండా ఆర్చి గేట్ నిర్మాణానికి నాణ్యత పాటిస్తూ ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నిర్మాణం చేయాలని ఈ ప్రాంత భక్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## ఎదేచ్ఛగా కాలువలు కబ్జా

**అధికారుల దృష్టికి పోయిన ఫలితం శూన్యం**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో కబ్జాదారులు అధికారుల మాటలను సైతం లెక్కచేయకుండా ఇష్టానుసారంగా కాలువను కబ్జా చేస్తూ దర్జాగా పిల్లర్లతో ప్రహరీ గోడ నిర్మించడం చర్చనీయంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం కాలువల కబ్జాలపై ప్రభుత్వ భూములు కబ్జాలపై



హైడ్రా పేరుతో అభివృద్ధి పనులు అంటూ కబ్జా చేసే వారిని కఠిన చర్యలు తీసుకుంటే మండల కేంద్రంలో మాత్రం అవి కాన రావట్లేదు చిన్న కాళేశ్వరం పైప్ లైన్ మీదనే దర్జాగా పిల్లర్లతో వాల్ నిర్మిస్తున్న వారి దగ్గరికి అధికారులు వెళ్లినట్లుగా సమాచారం ఎర్ర చెరువు కాలువ సైతం కబ్జాకు గురి అవుతున్న కబ్జాదారులపై చర్యలకు ఎందుకు వెనుకాడుతున్నారని సందేహం కలుగుతుంది. మండలం నడి ఒడ్డున ఇలాంటి అక్రమాలు చేస్తే చర్యలు తీసుకోకపోవడంలో జాప్యం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ప్రాంత రైతాంగానికి ఈ కాల్వలే ప్రధానం అని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి కాల్వలు కబ్జా కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఇలాగే వదిలేస్తే అక్రమార్కులు చెలరేగిపోతారని రోడ్లను సైతం ఆక్రమించుకుంటూ నిర్మాణాలు చేస్తారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చెన్నారావుపేటలో అయ్యప్ప స్వామి పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహణ

**చెన్నారావుపేట డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని వద్దకొండ రాజుకుమార్ %-%సరిత దంపతుల స్వగృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ భక్తి భావంతో ఘనంగా జరిగింది. గురుస్వామి భద్రు నేతృత్వంలో సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి ప్రాంతం



నలుమూలల నుంచి అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. మకర జ్యోతి దర్శన ప్రయాణానికి సిద్ధమవుతున్న అయ్యప్ప స్వాములంతా ప్రార్థనలు చేసి భజన%-%పూజా కార్యక్రమాలలో పాల్గొంటూ చెన్నారావుపేట మండలాన్ని ఆధ్యాత్మిక వాతావరణంగా మార్చుతున్నారు ఈ కార్యక్రమంలో గురుస్వామి గుడిశాలసురేందర్, ఆకుల మనోహర్, లక్కకుమార స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లాలోని వెల్ఫేర్ హాస్టల్స్, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీవీబీల్లో) ఏర్పాటు చేసిన ప్రత్యేక కంప్లైంట్ బాక్స్‌లకు అందిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో సంబంధిత శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, హాస్టల్ నిర్వహణలో లోపాలుంటే తక్షణమే సరిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్షలో ముఖ్యంగా ఈ సందర్భంగా విద్యార్థుల నుండి పలు సమస్యలపై ఫిర్యాదుల పెట్టె ద్వారా అందిన ఫిర్యాదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు అందించిన పిర్యాదులను పరిగణలోకి తీసుకుని వాలీబాల్ కోర్టులు, మెడికల్ చెక్ అప్ కోసం మెడికల్ సూపర్వైజర్ ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపం గల ఆహారం అందిస్తున్నారని, పేరెంట్స్ తో మాట్లాడడానికి టెలిఫోన్ సౌకర్యం కల్పన, భోజనం నాణ్యత, రోజువారీ సరఫరాపై అందిన ఫిర్యాదులు ప్రతి ఫిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత విభాగాల అధికారులకు కలెక్టర్ కఠిన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలన్నారు. గీజర్స్, బ్లాంకెట్స్ లభ్యతపై ప్రత్యేక సమీక్ష చేసి హాస్టల్స్‌లో చలికాలం వేడి నీటి సౌకర్యం (గీజర్స్) లభ్యతపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. అవసరమున్న హాస్టల్స్ వివరాలతో కూడిన నివేదికలను తక్షణమే సమర్పించాలని సంక్షేమ విభాగ అధికారులను ఆదేశించారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ వారీగా హాట్ వాటర్ గీజర్స్, ఉలెన్ బ్లాంకెట్స్ వంటి తగిన వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థుల వసతి, భోజనం, శుభ్రత, భద్రత, రోజువారీ ఆహార సరఫరా, డీలర్ల ద్వారా బియ్యం%-%పప్పులు వచ్చే విధానం, ఆహార నాణ్యత పై కలెక్టర్ సమగ్రంగా ఆదేశాలు జారీ చేశారు. సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, తెలంగాణ మోడల్ స్కూల్స్, కేజీవీబీ హాస్టల్స్ సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల ని ఆమె స్పష్టం చేశారు. హాస్టల్స్‌లో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకు అధికారులు, వార్డెన్‌లు, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు భాగ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, జి సి డి ఓ ఫ్లోరెన్స్, ఆర్ సి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**చెన్నారావుపేట డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి) :**
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగుతున్న తీరును, సిబ్బంది విధుల నిర్వహణను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమాలను అనుసరించి పారదర్శకంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.




# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, రాజశ్రీ**




**రాయపర్తి డిసెంబర్ 3 ప్రజా జ్యోతి:**
పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంపదను అభివృద్ధి చేసుకోవాలి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజశ్రీ లు అన్నరు. బుధ వారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని తిరుమలయపల్లి గ్రామంలో మామునూరు పశువైద్య కళాశాల వారి చే ఉచిత పశువైద్య శిబిరం పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో, జాతీయ సేవాపథకం (ఎన్ ఎస్ ఎస్) భాగస్వామ్యంతోతిరుమలయపల్లిలో నిర్వహించిన బృహత్తర ఉచిత పశువైద్య చికిత్స శిబిరం రైతులకు గొప్ప చేయూతగా నిలిచింది. పశుసంవర్ధక శాఖ వరంగల్, కారస్, సంస్థలు ఈ కార్యక్రమానికి కీలక సహకారం అందించాయి. ఈ శిబిరంలో మొత్తం 240 పశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించబడ్డాయి 40 ఆవులు, 75 గేదెలు, 105 మేకలు మరియు గొర్రెలు మరియు 20 కోళ్లకు శిబిరంలో చికిత్స మరియు నట్టల నివారణ మందులు , గర్భ నిర్ధారణ పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. అనిస్ట్రస్, రిపీట్ బ్రీడింగ్, జనన సంబంధిత సమస్యలు, గాయాలు, సంక్రమక వ్యాధుల వంటి అనేక సమస్యలకు నిపుణులు సమర్థవంతమైన సేవలు అందించారు. ఈ శిబిరంలో గేదెలల్లో రిల్లా ఆపరేషన్లు నిర్వహించబడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శస్త్రచికిత్సల ద్వారా గేదెల ఆరోగ్య సమస్యలకు తక్షణ మరియు సమర్థవంతమైన పరిష్కారం అందింది ప్రజలు చర్చించుకుంటున్నారు. అలాగే, అధిక పాల దిగుబడి కోసం రైతులు పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులపై నిపుణులు విలువైన సూచనలు అందించారు. ఈ శిబిరంలో మామునూరు పశువైద్య కళాశాల నుండి మొత్తం 31 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొని, పశువైద్య సేవలలో విలువైన ప్రాక్టికల్ అనుభవాన్ని పొందారు. ఈ విజయవంతమైన శిబిరం వెనుక డా. ఎం. శ్రీనివాస రెడ్డిడా. శ్రుతి, పశువైద్యాధికారి రాయపర్తి డా. సాగి రాజుడా. జ్యోతి డా. అనిల్ కుమార్ రెడ్డిప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎస్. వంశీ కృష్ణ, డా. రాజశ్రీతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పశు వైద్య సిబ్బంది, తిరుమలైపల్లి గోపాలమిత్రులు తమ అంకితభావం చూపారు. ఈ కార్యక్రమం పశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, పశువైద్య విద్యార్థులకు ప్రాథమిక ప్రాక్టికల్ అనుభవాన్ని అందించి గ్రామీణ పశు వైద్య సేవలకు బలం చేకూర్చింది.



# మేడారం మన జాతర - ఒకే జట్టులా కలిసి పని చేద్దాం

**- మేడారం మహా జాతరను విజయవంతం చేద్దాం- గత పుణ్యం వల్లే తల్లులకు సేవ చేసే అదృష్టం దక్కింది**

**- ములుగు జిల్లా ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
వచ్చే జనవరి నెలలో నిర్వహించనున్న మేడారం మహా జాతర విజయవంతం కోసం అవసరమైన సమన్వయ చర్యలపై జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ బుధవారం పూజార్లతో, అభ్యుదయ యువజన సంఘం యువతతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ఇది మన జాతర..అందరం ఒక జట్టు లా కలిసి పనిచేస్తేనే జాతర విజయవంతమవుతుంది. గత పుణ్యం వల్లే ఈజాతరలో తల్లులకు సేవ చేసే అదృష్టం మనందరికీ లభించింది అని అన్నారు. **సమన్వయంభద్రతపైకీలకసూచనలు:**పూజారులు,యువత కోసం ప్రత్యేక పాసులు జారీ చేసి పూజారులు,యువత,పోలీస్ శాఖ మధ్య సమన్వయలోపం లేకుండా కృషిచేస్తానని సూచించారు. ఈ సంవత్సరం మేడారం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులువిస్తృతంగా జరుగుతుండటంతో భక్తుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు ఇందుకోసం 10,000 మందికి పైగా పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌తో సమీక్షించి,పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తయ్యేలా విజ్ఞప్తి చేస్తానని ఎస్పీ అన్నారు. **ట్రాఫిక్ నియంత్రణ - పార్కింగ్ ఏర్పాట్లు:**గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు లేకుండా మెరుగైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జాతరకు వచ్చే ప్రతి భక్తుడు సులభంగా దర్శనం చేసుకుని సురక్షితంగా తిరిగి ఇంటికి చేరేలా పోలీస్ శాఖ కట్టుదిట్ట మైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు పూజారులు, మయువత, మేడారం ప్రజలు, పోలీసులు అందరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేసి,ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ ఒక కుటుంబంలా పని చేసి మేడారం మహా జాతరను విజయవంతం చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క%-% సారలమ్మ పూజారులు, గోవిందరాజు,పగిడిద్ద రాజు పూజారులు,ములుగు డీఎస్పీ రవీందర్,పస్రా సిఐ దయాకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,అభ్యుదయ యూత్ యువత కన్నెపల్లి యువత తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేసి చూపిస్తాం ఆదరించండి

**రాయపర్తి డిసెంబర్3 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని బంధన్ పల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించి, పార్టీ అభ్యర్థి వాలు నాయక్ కి ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలి అని పిలుపు ఇచ్చిన రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు. బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు చందు సతీష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ధర్నాకు తరలిన జర్నలిస్టు నాయకులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 03, (ప్రజా జ్యోతి):** జర్నలిస్టుల సమస్యల సాధనకు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన మహా ధర్నాకు బుధవారం హనుమకొండ జిల్లా నుండి భారీగా జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఉదయం 7 గంటలకు హనుమకొండ హరిత కాకతీయ హోటల్ నుండి బయలుదేరి హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కార్యాలయంకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. హనుమకొండ జిల్లా నుండి తరలి వెళ్లిన వారిలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్,కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య,కోశాధికారి బోళ్ల అమర్, యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి,నార్లగిరి యాదగిరి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్,సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్ర ప్రసాద్, సాయిరాం,వలిశెట్టి సుధాకర్,కె.దుర్గా ప్రసాద్, ఎండి నయీం పాషా,శ్రీహరి రాజు, బి. విజయ్ రాజ్,యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.



# యువత సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దు

**-సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పోలీసులు**



**ఆత్మకూరు, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):** యువత సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు సిఐ సంతోష్ సూచించారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో యువకులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్, సందేశాలను నమ్మి ఓటీపీలు, బ్యాంక్ వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా ఆకర్షణీయ ఆఫర్లు, ఆన్‌లైన్ గేమ్స్, లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సందేహాస్పదమైన కాల్స్ వచ్చినప్పుడు లేదా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కు కాల్ చేయడం ద్వారా లేదా సమీప పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించడం ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి 'సైబర్ సారధి' కావాలి

**-ఎస్ఐ రమేష్, అనూష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ), డిసెంబర్ 3:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆరు వారాల "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" సైబర్ భద్రతా ప్రచార కార్యక్రమం భాగంగా మొదటి వారాన్ని 'సైబర్ సారధి' థీమ్‌తో రామగుండం పోలీస్ కమిషనరేట్ పలు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది.గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ రమేష్, ఎస్ఐ అనూష వికాస్ జూనియర్ కాలేజీ, శారదా నగర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ఇండో అమెరికన్ స్కూల్‌లలో విద్యార్థులకు సైబర్ భద్రతపై వివరించారు.ఈ సందర్భంగా ఎస్ఐలు విద్యార్థులతో మాట్లాడుతూ 1930 హెల్ప్‌లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, పి.ఓ.హెచ్ (%ఖతీశీఎవవఅఱఅస్త్రం ూఅ ఎశీశ్రీఎ%) వంటి కీలక అంశాలు, ప్రతిరోజూ దేశవ్యాప్తంగా అందుతున్న సైబర్ ఫిర్యాదులు, వాటి వల్ల జరుగుతున్న ఆర్థిక నష్టాలు, ఇవన్నీ తగ్గించడంలో ఎఐ చాట్‌బాట్‌లు, ఎఐ ఏజెంట్లు ఎలా సహాయపడతాయో వివరించారు.సైబర్ మోసాలు జరిగినప్పుడు తొలి 1 గంట 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమని, వెంటనే 1930 కు కాల్ చేయడం వల్ల డబ్బు నిలిపివేయడం/రికవరీ అవటం సాధ్యమవుతుందని అవగాహన కల్పించారు. అదేవిధంగా %ఎఎవతీఎతీఅవ.ప్రశీఙ.ఱఅ% లో ఆన్‌లైన్ ఫిర్యాదు నమోదు చేయడం కూడా తప్పనిసరి అని సూచించారు.విద్యార్థులకు సోషల్ మీడియా భద్రత, డేటా ప్రైవసీ, పాస్‌వర్డ్ మేనేజ్‌మెంట్, ఆన్‌లైన్ గేమింగ్ మోసాలు, ఫైనాన్షియల్ ఫ్రాడ్‌లపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.ఎఐ, చాట్‌బాట్‌ల వినియోగంతో రిపోర్టింగ్ సమయాన్ని మరింత తగ్గించవచ్చని, భవిష్యత్ డిజిటల్ యుగంలో ఈ అవగాహన విద్యార్థులకు అత్యవసరమని తెలిపారు.**ఎస్ఐలు సూచించిన సైబర్ సేఫ్టీ గైడ్‌లైన్స్:**తెలియని లింకులు, %ూూఖ%లు, స్క్రీన్-షేరింగ్ యాప్‌లు నమ్మవద్దు,సోషల్ మీడియా ప్రైవసీ సెట్టింగ్స్ తప్పనిసరిగా అమలు చేయాలి, బలమైన పాస్‌వర్డ్లు, 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వాడాలి, ఆన్‌లైన్ గేమింగ్, డిజిటల్ పేమెంట్స్‌లో అప్రమత్తంగా ఉండాలి, మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలి, "ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రతి విద్యార్థి సైబర్ సారధి కావాలి. తమ కుటుంబం, స్నేహితుల్లో కూడా సైబర్ అవగాహన పెంచే బాధ్యత విద్యార్థులదే" అని ఎస్ఐలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ సిబ్బంది, బ్లూ క్లోట్స్ బృందం, విద్యార్థులు, అధ్యాపకులు, పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యం,పట్టుదలతో ముందుకెళ్లాలి

**రామగుండం కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్**

**గోదావరిఖని , డిసెంబర్ 3(ప్రజా జ్యోతి):** దివ్యాంగులు ఆత్మస్థైర్యం,పట్టుదలతో ముందుకెళ్లాలని రామగుండం కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.బుధవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలోఅంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందడానికి మహిళా స్వశక్తి సంఘాల తరహాలో దివ్యా%శీ%గుల సంఘాలుగా ఏర్పడాలని సూచించారు.ఐదుగురు దివ్యా%శీ%గులు కలిసి ఒక స్వయం సహాయక సంఘం గా ఏర్పడాలని,కార్పొరేషన్ పరిధిలో ఈ తరహా 12 వికలాంగుల సంఘాలు చురుగ్గా పని చేస్తున్నాయన్నారు.పి ఎం స్వనిధి పథకం ద్వారా కూడా రుణం పొందిన చిరు వ్యాపారాలు నిర్వహించుకునే అవకాశం ఉందని తెలిపారు.దివ్యాగులు సదరమ్ క్యాంపుకు హాజరై యు డి ఐ డి కార్డులు పొందాలన్నారు.ఈ ధృవీకరణ పత్రాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,సెక్రెటరీ ఉమా మహేశ్వర రావు,మెప్మా టి ఎం సి మౌనిక,కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు,వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు సంతోష,ఉమ,సి ఓ లు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా ఏళ్ల బాల్ రెడ్డి నామినేషన్



**ముస్తాబాద్, డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి ఏళ్ల బాల్ రెడ్డి తమ నామినేషన్ పత్రాలను మంగళవారం దాఖలు చేశారు. ఈకార్యక్రమానికి భారీగా మద్దతుదారులు హాజరయ్యారు.సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు మట్ట రమణ రెడ్డి, ఓరుగంటి తిరుపతి, మాజీ ఎంపీటీసీలు కుక్కల దేవేందర్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, గజ్జల రాజు, దుబ్బాక స్వేచ్ఛ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగుల రాజేశం, షీల ప్రశాంత్, ముచ్చిడి బాల్ రెడ్డి, అనిల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మిరుదొడ్డి భాను, ఎదునూరు భాను, తలారి నర్సింలు, మచ్చ కొమురయ్య, సద్ది మధు రెడ్డి, పార్థసారథి పంతులు, మట్ట రాణి, యువజన నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై తమ ఐక్యతను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ ముస్తాబాద్ బిడ్డగా నాకు సర్పంచ్ పదవికి అవకాశం వచ్చినందుకు గర్వంగా ఉంది. మీరు మంచి మెజారిటీతో నన్ను గెలిపించి ఆశీర్వదించాలి. మేజర్ గ్రామపంచాయతీ గౌరవ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మార్గదర్శకత్వంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, విప్పు ఆది శ్రీనివాస్, మా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఆశీస్సులతో ముస్తాబాద్ అభివృద్ధికి శ్రమిస్తాను. మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించగలరని మనవి చేస్తున్నాను" అని తెలిపారు.

# స్టాఫ్ నర్స్ విజ్జు భాయికి 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 3:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రిలోని సిబ్బంది పనితీరు ఆధారంగా ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డు కార్యక్రమంలో, ఈ నెల విజేతగా స్టాఫ్ నర్స్ విజ్జు భాయి ఎంపికయ్యారు. సమయపాలన, రోగుల పట్ల సేవాభావం, బాధ్యతాయుత నిర్వహణ, అత్యవసర విభాగంలో చూపిన చురుకుదనం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని విజ్జు భాయ్‌ను డిసెంబర్ నెలకు ఉత్తమ ఉద్యోగిగా జిల్లా వైద్యాధికారం గుర్తించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్, ఆర్.ఎం.ఓ డా. విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, ఇతర వైద్య%-%పరామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందిని ఇలాగే గుర్తిస్తూ ప్రోత్సాహించడం ద్వారా ఆసుపత్రి సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.